REGD: NO H 18 విడిప్రతి 0-20 పై. 9-7-65 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 27

# కర్నూలుజిల్లా రాజకీయాలు

## సంజీవరెడ్డి-సంజీవయ్య ఐక్యతకు పిడతల రంగారెడ్డి చేసిన రెండవకృషి విఫలం!

(మా హైదరాబాదు విలేఖరి)



కర్నూలుజిల్లా రాజకీయ మహాసభల ఆహ్వాన సంఘాధ్యక్షుడు, ఉభయవర్గ మిత్రుడు శ్రీ పిడతల రంగారెడ్డి.

ఆంధ్రప్రదేశ్‌లో యిది మహత్తరమైన వారమని భావించవచ్చును. అన్నింటి కంటే ముఖ్యమైన సంఘటన-బ్రిటిష్-అమెరికన్ స్టీల్ కనసార్టియమ్ ప్రవీణులు భారతదేశంలో నెలకొల్పవలసివున్న ఐదవ భారీఉక్కు కర్మాగారానికి సముద్రతీరంలో వున్న విశాఖపట్టణం అన్నివిధాల యోగ్యమైనదని సిఫార్సుచేయడం.

అధికారపూర్వకంగా కనసార్టియంవారి నివేదిక న్యూఢిల్లీనుంచి విడుదలకావడానికి కొద్దిరోజులక్రితం ఈ నివేదికలో మైసూరు రాష్ట్రంలోవున్న హాస్పేటకుఅనుకూలంగా అభిప్రాయం వెలిబుచ్చబడిందని, మైసూరు ప్రభుత్వవర్గాలద్వారా ఒక వార్త వెలువడింది. ఇందులో నిజంలేదు; అసలు నివేదిక యింకా భారతప్రభుత్వానికి అందనేలేదని మన ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రే కాక, కేంద్ర ఉక్కుమంత్రాంగంవారు కూడా ప్రకటనలుచేశారు. అయినప్పటికీ ప్రజల్లో, ఆంధ్రప్రజల్లో సందేహాలు కలి

వేరే సందేహాలకు, భయాలకు తావు లేకుండా నివేదికను భారతప్రభుత్వం విడుదలచేయడం ముదావహం. ఇందుకు భారత ప్రభుత్వాన్ని, కనసార్టియంవారినీ

ఉక్కు కర్మాగారం వచ్చేసిందనుకో కూడదు. ఇంకా దీనిపైన భారత ప్రభుత్వం నిశ్చితమైన నిర్ణయం తీసుకోవాలి. ఈ నిర్ణయం విశాఖకు అనుకూలంగా వుండాలి. కనసార్టియం నిపుణుల అభిప్రాయాన్ని అంగీకరిస్తామని సంజీవరెడ్డిగారు అదివరకు పలుమార్లు చెప్పారు, కనుక, భారత ప్రభుత్వనిర్ణయం విశాఖకు అనుకూలంగా వుంటుందని మనమూహించవచ్చును.

మద్రాసువారు, విశాఖ, హాస్పేటలకు గల అవకాశాలను ముందుగానే గమనించి, గుర్తించి, తమ సేలం ప్రాజక్టును దక్కించుకునేటందుకు వేరే వుపాయమాలోచించి పెట్టుకున్నారు. అక్కడ పెద్ద వుక్కు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి అవకాశంలేదని, చిన్నదేదైనా పెట్టవచ్చునని కనసార్టియం వారే చెప్పారు. ఆ విషయమే మద్రాసు ప్రభుత్వంవారుకూడా చెబుతున్నారు. ఒక ప్రత్యేకరకమైన వుక్కును తయారుచేసే కర్మాగారాన్ని అక్కడ నెలకొల్పుకుంటా

## నివేదికతో ఉక్కు ఫ్యాక్టరీ వచ్చేసినట్లుకాదు!

గాయి. వెంటనే రాజధానిలోని ప్రముఖులందరూ తెన్నేటి విశ్వనాథంగారి నాయకత్వాన ముందు ఒక బహిరంగసభతో ఆందోళనను ప్రారంభించారు. తరువాత ఢిల్లీవెళ్ళి ప్రధానమంత్రిని, ఇతర కేంద్రాధికారులను కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇంతలో అసలు నివేదిక కేంద్ర ప్రభుత్వానికి, నీలం సంజీవరెడ్డిగారు తమ విదేశప్రయాణాన్ని ముగించుకొని ఢిల్లీ చేరిన అనంతరం అందడం, దాన్ని వారు పత్రికలకు విడుదలచేయడం జరిగింది.



తెన్నేటి ప్రయత్నం లేకుండానే తా సముకున్నది తన హయాంలోనే సాధించుకున్న అదృష్టవంతుడు ఉక్కుమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి.

అభినందిస్తూ, విశ్వనాథంగారి నాయకత్వాన ఏర్పడిన సంఘం తనను తాను రద్దు పరచుకున్నది.

ఈ నివేదిక వెలువడిన తరువాత తమ అభిప్రాయాన్ని ప్రకటిస్తూ, విశ్వనాథంగారొక విషయాన్ని చెప్పారు. "1963లో, విశాఖపట్టణంలో ఒక ఉక్కుఫ్యాక్టరీ వచ్చి తీరుతుందని ప్రకటించినప్పుడే, ఇది సంభావ్యమేనని నాకు విశ్వాసం కలిగింది; కాని యిటీవల కొందరు అనవసరమైన యిబ్బందులు ఆటంకాలు కలిగించారు; అవికూడా తొలగిపోతాయనిఆశిస్తున్నాను" అన్నారాయన. ఈ ఆటంకాలు యెవరు, యెందుకు కలిగించారో ఆయన చెప్పక పోయినప్పటికీ, వూహించడం కష్టంకాదు. కాని ఆ విషయాన్ని యింకా ఈ దశలో త్రవ్వడం అనవసరం. ఎవరికీ అందువల్ల ప్రయోజనముండదు.

ఇటీవల యూరపు అమెరికాదేశాల్లో నెలకొంటున్న ఉక్కు కర్మాగారాలన్నీ సముద్రతీరంలోనే వుంటున్నాయనీ, తీరప్రాంతంలోనే భారతదేశంలోకూడా నెలకొల్పాలంటే విశాఖపట్టణంకంటే యోగ్యమైనస్థానం మరొకటిలేదనీ, గోవా కంటే కూడా అధికమైన సౌకర్యాలు విశాఖకు వున్నాయనీ, కనసార్టియంవారు చెప్పారు. అలాగే దేశంమధ్యంలో ఎక్కడైనా నెలకొల్పాలంటే హాస్పేట తగిన ప్రదేశమని ఈ నిపుణులు పేర్కొన్నారు.

కనసార్టియం నివేదికతోనే విశాఖలో

మని వారు చెబుతున్నారు. భారతప్రభుత్వం అంగీకరించినా అంగీకరించక పోయినా, స్థాపించుకుంటాము, అందుకవసరమైన చర్యలు తీసుకుంటున్నాము – అని భక్తవత్సలంగారు ప్రకటించారు. మద్రాసువారు ఎందుకైనా సమర్థులు; మరేంకాకపోయినా, భారతదేశంనుంచి విడిపోతామని చెప్పినా చెప్పేస్తారు.

☘

ఈవారం మరొక విశేషం – గిద్దలూరులో కర్నూలుజిల్లా కాంగ్రెసు రాజకీయమహాసభ జరగడం, దానికి పిడతల రంగారెడ్డిగారు ఆహ్వాన సంఘాధ్యక్షత

—తరువాత 12 వ పేజీలో

## థర్మల్ స్టేషన్ ప్రారంభోత్సవ చిత్రాలు









(ఫోటోలు : ఎతిరాజ్)

### చిత్రాల వివరం

పైనుండి క్రిందికి వరుసగా

* ప్రారంభోత్సవంనాడు దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న నెల్లూరు 30 మె. వా. థర్మల్ స్టేషన్.
* ప్రారంభోత్సవసభలో వుపన్యసిస్తున్న శ్రీ కామరాజ్.
* పవర్‌హౌస్ నిర్మించిన శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి, ఇపాటా ఇంజనీర్లు తదితరులతో కామరాజ్, తె. వి. నరసింగరావుగారలు.
* ప్రారంభోత్సవ సభకొరకు ప్రత్యేకంగా తెప్పించి అమర్చిన షామియానాగుడారం,

రోజంతా వుత్సాహముగా వుండుటకు

## ఆరోగ్యలేహ్యము

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము'ను సేవించిన ప్రొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము పాలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి - రక్తవృద్ధిపరచుచు మెదడును, దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. అజీర్ణము, కాలకడుపునొప్పి, కీళ్లనొప్పులను నివారించును. రుచి, సువాసన కలిగియుండును.

☞ ప్రతి యింట నుండదగిన దివ్యౌషధము.

పెద్దడబ్బి రూ. 2-00. శ్యాంపిల్‌డబ్బి 0-40 పైసలు

అన్ని మందులషాపులలో దొరకును.

బాబిలాల్ ఫార్మసి, సుబేదారుపేట-నెల్లూరు

# బిర్లాల

## జన్మభూమి మమకారం- ఔదార్యంతోకూడిన ఐశ్వర్యం- దక్షతతోకూడిన కార్యదీక్షలకు ప్రత్యక్ష నిదర్శనం

'పిలాని' అన్నపేరు యిప్పుడు ఉత్తర దక్షిణదేశస్థులందరికిన్నీ సువిదితమైనదే అనుకుంటాను. విద్యావిషయకంగా శరవేగంతో ప్రగతిని సాధించిన కొన్నిచిన్న ప్రదేశాలలో పిలాని పేరెన్నికగన్నది. అందుకే, పిలానిలో రెండుసంవత్సరాలుగ విద్య నభ్యసిస్తూన్న నేను 'జమీన్‌రైతు' పాఠకులకు 'పిలాని' గూర్చి పరిచయంచేదామనుకున్నాను. తత్ఫలితమే యీ వ్యాసం. ఈ వ్యాసంలోని ఫోటోలు, నామిత్రుడు, సహపాఠి శ్రీ వి. డి. దేశ్‌పాండే 'జమీన్‌రైతు' కొరకు శ్రద్ధగా తీసినవి. అతనికెంతైనా కృతజ్ఞుణ్ణి.



పిలానిలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సు-సంస్థల దృశ్యం

# సరస్వతీనిలయంగామారిన ఎడారిగ్రామం 'పిలాని'

అటు ఢిల్లీనుండి, ఇటు జయపూరు నుండి సరిగా 200 కిలోమీటర్ల దూరములో నడుమనున్నది పిలాని. పిలాని కుబేరులతో పోల్చదగిన బిర్లాలకు స్వగ్రామం. రైలుమీద పిలానికి వచ్చేవారు, ఢిల్లీనుండి లోహారు అన్న స్టేషనుదాకావచ్చి అక్కడదిగి, 14 మైళ్ళు బస్సులో ప్రయాణంచేసి పిలాని చేరుకోవచ్చు. ఢిల్లీనుంచి, పిలానికి నేరుగా బస్సులోకూడా రావచ్చును.



వ్యాస రచయిత

### బిర్లాల జన్మభూమి

ఒకవ్యక్తికి తన జన్మభూమిపై యెంత మమకారం వుండవచ్చునన్న ప్రశ్నకు పిలాని చరిత్ర చక్కటి సమాధానమివ్వగలదు. తమ జన్మభూమిని యావద్భారతదేశానికి విద్యాభిక్షను ప్రసాదింపచేస్తూన్న ఒక సరస్వతీనిలయంగా మలచడంలో బిర్లాలుప్రదర్శించిన ఔదార్యం, కార్యదీక్ష, దక్షత యెంతైనా మెచ్చదగ్గవి. 1901 లో ఒక ప్రాథమిక పాఠశాలతో చర్లినవిత్తు, 1922 లో మిడిల్‌స్కూలుగా మొలకెత్తి, 1925 లో హైస్కూలయి, 1929 లో "బిర్లా ఎడ్యుకేషన్‌ట్రస్టు" అన్న చిన్న వృక్షంపైదాకు పెరిగింది. ఆ వృక్షమే నానాటికి రకరకాల కళాశాలలనే శాఖోపశాఖలను పెంచుకుంటూవెళ్ళి, 1964 లో "బిర్లా ఇన్‌స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఎండ్ సైన్సు" పేరిట మహావృక్షమయి, కళావేత్తలనే పువ్వులనూ, శాస్త్రవేత్తలనే ఫలసంతతులను భారతావనికి ప్రసాదిస్తున్నది.

వ్యాస రచన
**శ్రీ జి. భానుమూర్తి**

భూమిపై మమకారం, ఔదార్యంతోకూడిన ఐశ్వర్యం, దక్షతతోకూడిన కార్యదీక్ష ప్రస్ఫుటమౌతాయి.

వెయ్యి ఎకరాలవరకు విస్తరించివున్న విద్యావిహార్‌లో సుస్థితమై BITS (బిర్లా ఇన్‌స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఎండ్ సైన్సు) దేశంలోని విద్యార్థులందరినీ ఆకర్షిస్తూంది. ఇంజనీరింగు, సైన్సు, ఆర్ట్సు, కామర్సు, ఫార్మసీ మొదలైన అన్ని శాఖలకు చెందిన విషయాలలోనూ చక్కటి శిక్షణ లభిస్తుందిచట. కళాశాలలేకాక బాలబాలికలకుగూడా ఇక్కడ చక్కటి పాఠశాలలున్నాయి. కళాశాలల్లో మూడు ఫాకల్టీలక్రింద విభజించి నిర్వహిస్తున్నారు. ఫాకల్టీస్‌అఫ్ హ్యుమానిటీస్, సైన్సు అండ్ ఇంజనీరింగు. ప్రత్యేకించి, ఇక్కడి యింజనీరింగు శిక్షణకు దేశంలో మంచి విలువ, గిరాకీ వున్నవి. దాదాపు రెండువేల మంది విద్యార్థులు, నాలుగువందలమంది విద్యార్థినులు చదువుకుంటున్నారిక్కడ ప్రస్తుతం.


# వెయ్యిఎకరాలకు విస్తరించిన విద్యామందిరం

### విద్యావిహార్

గ్రామంపేరు పిలాని అయినా, ఈ కళాశాలలు అవి నెలకొన్న ఈ కాంపస్‌ను 'విద్యావిహార్'అనిపిలుస్తారు. చుట్టూ జలమయంగావున్న సుందరమైన దీవినిచూస్తే ఎలాంటి అనుభూతికలుగుతుందో, చుట్టూ ఇసుక మేటవేసిన ఎడారి ప్రదేశంలో, విద్యావిహార్, పచ్చని పచ్చికమైదానాలతో సుందరమైన భవనాలతో కన్నులకింపుగా ఆనందానుభూతినిస్తుంది. ఇది సామాన్యమైన విషయంకాదు. ఎడారిలోన పూలు పూచినవని కవులువర్ణిస్తుంటారుకదా. దాన్ని అక్షరాల నిజంచేసి చూపించారు బిర్లాలు. దీనివెనుక వారికిగల మాతృ

### లక్ష గ్రంథాల లైబ్రరీ

ఈ కాలేజిల కనుబంధంగా చక్కటి సౌకర్యాలతో లక్షగ్రంథాలున్న లైబ్రరీ, ఆధునాతన యంత్రపరికరాలున్న వర్క్‌షాపులున్నవి. ముఖ్యంగా ఎన్నదగ్గది, దేశ విదేశయాత్రికుల నాకర్షించేది కాలేజికి దగ్గరగా నిర్మితమైన బిర్లాసెంట్రల్ మ్యూజియమ్. దీనిలో యిప్పటికి పారిశ్రామిక, సాంకేతిక రంగాలకు సంబంధించిన 500 నమూనాలున్నవి. ముఖ్యంగా భారతదేశంలోని వివిధ గనులకు సంబంధించిన విషయాలు ఆసక్తి జనకంగా ప్రస్తుత పరచబడ్డాయి. దేశంలోని ఈ తరగతి మ్యూజియమ్‌లకిదే మేటిఅని చెప్పవచ్చు. విద్యార్థులు నివసించేందుకు అశోక్ భవన్, భగీరథ్‌భవన్ మొదలైన 18 హాస్టళ్లు, విద్యార్థినుల కొకహాస్టలు (మీరాభవన్) వున్నది. రెండు హాస్టళ్లకొకటి చొప్పున విశాలమైన డైనింగు హాల్సున్నవి.



సుమారు 20 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మింపబడిన సరస్వతీమందిరం

### సరస్వతీ ఆలయం

ఇక పిలానిలోని ప్రత్యేకమైనఆకర్షణల గూర్చి చెప్పుకొందాం. తొట్టతొలగా నేను చెప్పవలసింది సరస్వతీదేవి ఆలయాన్ని గూర్చి. విద్యావిహార్‌లో, విద్యార్థులకయి ఏర్పడిన ఈ ప్రదేశంలో, చదువులతల్లికి మందిరాన్ని నిర్మించి విద్యార్థులలో విద్యార్జన నొక ఉపాసనగా, ఆరాధనగా చేయనెంచిన ఈ ఊహయే యెంతైనా ఉదాత్తమైనది. అంతేగాక, పర్సనల్ ఎలిమెంట్‌తోనే చెబుతున్నమాట యిది - నేనెన్నో మందిరాలు చూచివున్నానుకాని మనస్సునకింతగా ఆహ్లాదాన్ని, ప్రశాంతతను కలిగించగల మందిరాన్ని చూచివుండలేదు. పూర్తి పాలరాయితో నిర్మింపబడిన ఈ మందిరంలో, అతి సున్నితమైన కాశ్మీరు తివాచీలను తలపింపచేసే లాన్సు (Lawns) తో ఆవరింపబడిన ఈ మందిరంలో దివ్యసుందరమైన తేజస్సుతో వెలిగిపోతూ, శారదాదేవి తన కటాక్ష వీక్షణాలతో విద్యావిహార్‌ను సార్థక నామధేయం చేస్తున్నదా అనిపిస్తుంది. దేశంలో యింత అద్భుతమైన దేవతామూర్తులరుదనుకుంటాను. నాకుతెలిసి పిలానిలోని సరస్వతీ విగ్రహంతో పోల్చదగిన సుందర విగ్రహాలు - మధుర మీనాక్షి, దక్షిణేశ్వరంలోని ప్రసన్న కాళి. మరోవిషయం ఆలయ కుడ్యాలపై దేవతల బొమ్మలేకాక మత ప్రవక్తల, శాస్త్రవేత్తల, యుగపురుషుల చెక్కడాలనుంచారు. జాన్ కెనెడీ చిత్రంకూడా గోపురంపైన మనం చూడగలమంటే ఆశ్చర్యంలేదు. హోలీ, శరత్పూర్ణిమ, వసంతపంచమివంటి పర్వదినాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆలయంముందు సమావేశమై సంగీత సాహిత్య కాలక్షేపాలతో ప్రొద్దుపుచ్చుతారు. 'వసంతపంచమి' విశేషంగా జరుపడానికి మరో కారణంకూడ వున్నది. అది 'ఫౌండర్సు డే' కావడం.

—తరువాయి 5 వ పేజీలో



దివ్యసుందరతేజస్సుతో వెలిగే సరస్వతీదేవి పాలరాతి విగ్రహం



శివగంగ

